నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
RAJANNA SIRCILLA
పేజీలు : 12
PAGES

# నేడు బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్



**సిరిసిల్లలో దాఖలు చేయనున్న మంత్రి కేటీఆర్, వేములవాడలో చల్మెడ లక్ష్మీనరసింహారావు**

.. 5లో

సిరిసిల్ల, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థులు కేటీఆర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. మంత్రి కేటీఆర్ ఉదయం 11.45గంటలకు సిరిసిల్లకు చేరుకొని, ఆ తర్వాత ముఖ్య నేతలతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. సాదాసీదాగానే నామినేషన్ వేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నప్పటికీ, నియోజకవర్గం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందగా హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు. ఇటు చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడలోని తిప్పాపూర్, రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, పోలీస్ స్టేషన్ మీదుగా తహసీల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా చేరుకొని నామినేషన్ వేయనున్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకానున్నారు. **- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)**

# సకలజనుల మద్దతు రామన్నకే

కులమతాల కతీతంగా జైకొడుతున్న సిరిసిల్ల నియోజకవర్గ జనం







సిరిసిల్లలో ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన దివ్యాంగులు



**జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, సంఘం నాయకులు**

.. 12లో

అసెంబ్లీ ఎన్నికల వేళ కుల మతాలకతీతంగా మంత్రి కేటీఆర్‌కు జైకొడుతున్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సహకారంతో కులవృత్తులకు జీవం పోయడం, అన్ని వర్గాలకు ప్రోత్సాహం అందించినందుకు కృతజ్ఞతగా మద్దతు తెలుపుతున్నారు. ఈ ఎన్నికల్లో రజకులంతా రామన్న వెంటే ఉంటారని, కారు గుర్తుకే ఓటేసి లక్షకు పైగా మెజార్టీ అందిస్తామని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్‌తో కలిసి సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మద్దతు ప్రకటించారు. తమకు గూడునిచ్చిన రామన్నకే తంగళ్లపల్లి మండలం రామన్నపల్లెలోని కేసీఆర్‌నగర్ వాసులు (డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో న్యాయవాదులు సమావేశమై, కేటీఆర్‌కు మద్దతు తెలిపారు.

**- సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల, నవంబర్ 8**

## కేటీఆర్ సారునే గెలిపించుకుంటం

నా అనుభవంల ఎన్నో గవర్నమెంట్లు, ముఖ్యమంత్రులను చూసిన. ఎన్నికలు రాంగనే మేం ఉన్నదగ్గరికి వచ్చి 'మీకు గిది చేస్తాం.. గది చేస్తాం' అని మాటలు చెప్పి ఓట్లేయించుకునుడే తప్ప మళ్ల కనిపించింది లేదు. కానీ, తెలంగాణ అచ్చినంక సీఎం కేసీఆర్ సార్ చెప్పిన ప్రతి మాటనూ నిలబెట్టుకున్నడు. యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ₹300 పింఛన్ ఇత్తె అవి ఎటూ సాలకపోతుండె. అందుకే కేసీఆర్ సారు మా పింఛన్ పెంచిండు. నెలకు ₹4,016 ఇస్తుండు. మాకు ఆత్మగౌరవం కల్పించిండు. గిసోంటి కేసీఆర్ సారు పది కాలాలపాటు ముఖ్యమంత్రిగా ఉంటే నాలాంటి ఎంతోమందికి ఆసరైతడు. కేటీఆర్ సార్ మా ఊరును మంచిగ చేసిండు. అన్ని సౌలత్‌లు చేసిండు. సిరిసిల్లను బాగా మంచిగ చేసిండు. గింత అభివృద్ధి చేసిన నాయకుడిని కాదని వేరెటోళ్లకు ఓటు వేస్తే అది నా తప్పేఅయితది. ఓటు విషయంలో వేరే ఆలోచనే లేదు. ఎంత మంది వచ్చినా కేటీఆర్ సారునే గెలిపించుకుంటం.

**- దుర్గవేని ఎల్లయ్య యాదవ్,**
**ఇందిరమ్మకాలనీ, తంగళ్లపల్లి మండలం**

## కృతజ్ఞత చాటుదాం

- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి .. 12లో

## చల్మెడకు జై

.. 12లో

**వినోద్ కుమార్ సమక్షంలో మద్దతు తెలిపిన కులసంఘాలు**



వేములవాడలో నాయీ బ్రాహ్మణులతో వినోద్‌కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు

వేములవాడలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు సబ్బండవర్గాల ప్రజలు జై కొడుతున్నారు. బుధవారం వేములవాడ పట్టణానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, రజక సంఘం నాయకులు చల్మెడకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, కౌన్సిలర్లతో కలిసి చల్మెడకు తీర్మాన పత్రాలు అందించారు.

**- వేములవాడ, నవంబర్ 8**

## కారు జోరు

- యువ సమ్మేళనాలతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం
- కమలంలో టికెట్ల కేటాయింపుపై అసంతృప్తి
- పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరికలు .. 5లో



## కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలే



చొప్పదండి: నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తున్న సుంకె రవిశంకర్, పక్కన వినోద్‌కుమార్

- కాంగ్రెస్, బీజేపీ వాళ్ల మాటలు నమ్మితే గోసపడుతం
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ .. 9లో
- చొప్పదండిలో సుంకె నామినేషన్ కార్యక్రమానికి హాజరు